శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## గోవిందనామ స్మరణతో మారుమ్రోగిన బిలకూటక్షేత్రం

**బిట్రగుంట,మార్చ్23,ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవేంకటేశ్వంస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగ ఐదో రోజైన శనివారం మొక్కుబడులతో గోవిందనా మ స్మరణవల్ల బిలకూటక్షేత్రం మారుమ్రోగిపో యింది.సుదూరప్రాంతాలనుంచి విచ్చేసిన భక్తులుతమ మొక్కుబడుల్ని చెల్లిచుకున్నారు.భక్తుల రద్దీవల్ల ఆలయ పరిశరాలన్ని భక్తజన సంద్రంగ మా రాయి.శుక్రవారం అర్ధరాత్రి దాటినతర్వాతశ్రీ స్వామివారికి అత్యంత వైభవంగ గరుడసేవా మహోత్సవాన్ని అత్యంత కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లమద్య

నిర్వహించారు.శనివారం బ్రహ్మోత్సవాలలో భాగంగ కనులపండుగగ తెప్పోత్సవం నిర్వ హించారు.తెప్పోత్సవానికి ఉభయకర్తలగ మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ పిటి జగన్నాదం దంపతులువ్యవహరించారు.అనంతరం గర్భగుడుల్లో శ్రీవా రికి,అమ్మవార్లకు చందా నాలంకారం నిర్వహించారు.కొండబిట్రగుంటలోనేడుఃకొండబిట్రగుంట బ్రహ్మో త్సవాలలో భాగంగ ఆరవరోజు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామికి కళ్యాణోత్సవం మద్యా హ్నం రదోత్సం,సాయంత్రం చక్రస్నానం అనంతరం అశ్వవాహన ఉత్సవం,ద్వజఅవరోహణ కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లుఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్‌మాల్యాది,ఈఒ రాధాకృష్ణ తెలిపారు.

## కుదవ, బంగారు షాపులపై ఆర్డీఓ ఆకస్మిక తనిఖీలు

**కావలి మార్చి 23 ప్రభాతవార్త** కావలి విష్ణాలయం వీధిలోని పలు బంగారు, కుదవ షాపులపై కావలి ఆర్డీఓ శీనానాయక్ తన బృందంతో శనివారం ఆకస్మిక తనిఖీ తంతు నిర్వహించారు. ఉన్నపళంగా ఆర్డీఓ స్థాయిలో అధికారి ఈ షాపులపై తనిఖీలు నిర్వహించడంతో ఒక్కసారిగా బంగారం, కుదవ వ్యాపారస్తులలో అలజడి రేకెత్తించింది. దాదాపు 20యేళ్లుగా ఏ ఆర్డీఓ ఈ షాపులపై తనిఖీలు నిర్వహించడం జరగలేదు. ఎన్నికల సమయంలో ఒక్కసారిగా ఆర్డీఓ ఈ తనిఖీలు చేపట్టడంతో రకరకాల ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. విష్ణాలయం వీధిలోని బంగారు సంఘం గౌరవ అధ్యక్షులు రాష్ట్రనేత వైసిపి నాయకుడు నల్లూరు వెంకట రమేష్ బావకు చెందిన అమరా గోల్డ్ (విజయలక్ష్మి పాన్‌బ్రోకర్స్) షాపును తనిఖీ చేశారు. ఇదే రోడ్డులోని దేవిశ్రీ పాన్‌బ్రోకర్స్ షాపును తనిఖీ చేశారు. ఈ షాపుల్లో స్టాక్ రిజిస్ట్రర్, లైసెన్సు తదితర వాటిపై విచారణ చేపట్టారు. ఎన్నికల సమయంలో భారీస్థాయిలో కుదవపెట్టి నగదు ఎవరైనా తీసుకెళ్లారా అన్నకోణంలో కూడా ఆయన విచారించినట్లు తెలుస్తుంది. దీంతో కుదవ, బంగారు వ్యాపారస్తులు ఆలోచనలో పడ్డారు. ఇప్పటివరకు ఆర్డీఓ తనిఖీలు జరగకపోవడం, ఎన్నికల సమయంలో తనిఖీలు నిర్వహించడం చర్చనీయాంశమైంది.

**-వైన్‌షాపులు, కళ్యాణ మండపాలు తనిఖీలు....** పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో వైన్‌షాపులు ఆర్డీఓ శీనానాయక్ తన బృందంతో తనిఖీలు నిర్వహించారు. కావలి బృందావనం హౌసింగ్ కాలని కళ్యాణ మండపాన్ని కూడా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ఈ కళ్యాణ మండపాన్ని ఆదివారం ఎవరు పేరుతో తీసుకున్నారని ఆర్డీఓ విచారించారు. ఇది కూడా పెద్ద చర్చగా మారింది. ఆర్డీఓ శీనానాయక్ మాట్లాడుతూ ఎన్నికల నియమనిబంధనలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు

## రాష్ట్రంలో వైయస్సార్సీపి విజయకేతనం-ఆదాల

నెల్లూరు రూరల్,మార్చి 23,ప్రభాతవార్త: జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైయస్సార్సీపి అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలతో 160 సీట్లు పైగా గెలుచుకోవడం ఖాయమని నెల్లూరు రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి జోస్యం చెప్పారు.ఎన్నికల ప్రచారం చేపడుతున్న సమయంలో అన్ని వర్గాల ప్రజల నుంచి వస్తున్న స్పందన మహా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 17వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని వడ్డీపాలెం,బీసీ కాలనీ,దళితవాడల ప్రాంతాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని రూరల్ వైయస్సార్సీపి అభిమానంతో కలిసి శనివారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇంటింటా ఎన్నికల ప్రచారానికి వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి శ్రీకారం చుట్టారు.ఇంటింటా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక వైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు అపూర్వ స్వాగతం అందించారు.అనే నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్,స్టేట్ ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్,సీనియర్ నాయకులు పాముల రమణయ్య తదితరులు ఆధ్వర్యంలో 17వ డివిజన్ వడ్డీపాలెం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం వడ్డీపాలెం గ్రామంలో స్థానిక ప్రజలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొని స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ వైసీపీ నాయకులు జయ మస్తానయ్య,నాగరాజు,హరి,పురుషోత్తం,సురేష్,భాస్కర్,ప్రేమ్ కుమార్,మల్లిపాశం తారుపతి పాశం వెంకటేష్,దారా వంధీ తదితరులతో పాటు మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి,నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్ విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి,నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో రూ.5లక్షల నగదు స్వాధీనం

**సైదాపురం, మార్చి 23, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని కైవల్య నది దగ్గర ఎన్నికల నిమిత్తం ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్టిక్ పోలీసు చెక్‌పోస్టు నందు సైదాపురం ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు నిర్వహించగా ఓ కారులో సరైన పత్రాలు లేకుండా రూ.5లక్షల నగదు తీసుకొని వెళ్తున్న కారును గుర్తించి నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్‌కుమార్ మాట్లాడుతూ గూడూరు నుంచి సైదాపురం వైపు వస్తున్న ఓ కారులో తనిఖీలు నిర్వహించగా ఓ వ్యక్తి ఎటువంటి ఆధారాలు లేకుండా నగదు తీసుకొని వెళ్ళడంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం తహశీల్దార్ టి.ప్రవీణ్‌కుమార్ సమక్షంలో విచారించి పరిశీలించగా ఎన్నికల నిబంధనలకు విరు ద్ధం అయినందున నగదు స్వాధీనం చేసుకున్నామని, జిల్లాట్రెజరీకి అప్పగించడం జరుగుతుందనిఆయన తెలి పారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, సరైన పత్రాలు లేకుండా ఎవరైనా నగదును తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఉలవపాడులో వాహనాల తనిఖీ

**ఉలవపాడు, మార్చి 23, ప్రభాతవార్త** ఎన్నికల నిబంధనలు అమల్లోకి రావడంతో ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు ముమ్మరం చేసింది. ఉలవపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి సీహెచ్ కోటేశ్వరరావు ఉలవపాడులో వాహనాలు విస్తృతంగా తనిఖీ చేశారు. ఉలవపాడు నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను ఆపి తనిఖీలు చేశారు. ఎక్కడికి వెళ్తున్నారు అని అడిగి వాహనాల డిక్కీ, డాష్ బోర్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విస్తృతంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు.

# లోకేష్ రాజకీయాలకుపనికి రాడు... టిడిపి బిజెపిలో విలీనం

## 2024 తరువాత చంద్రబాబు రాజకీయ జీవితం పరిసమాప్తం

### ఎంపి విజయసాయిరెడ్డి

**బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త** 2024 తరువాత చంద్రబాబు రాజకీయాజీవితం పరిసమాప్తం అవుతుందని, లోకేష్ రాజకీయాలకు పనికిరాదని.... భవిష్యత్తులో టిడిపి బిజెపిలో విలీనం అవుతుందని ఎంపి విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. బుచ్చి రెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో సూరా సురేంద్రరెడ్డి ఇంట్లోజరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు నాపై న కొంతమంది చేస్తున్న ఆరోపణలన్ని అవాస్తవాలని ఎంపి విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. నా జన్మభూమి నెల్లూరు పక్కనే ముత్తుకూరు సమీపంలో తాళ్ళపూడి గ్రామం,నాకు ఎటువంటి బిజినెస్‌లు లేవు,నేను ఉద్యోగస్తుడ్ని నాకు రాజకీయాలే హ్యాబిట్ అని ఆయన తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అంత ఆస్తిపరుడ్ని కాదని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకరన్న డబ్బులు ఇస్తే తీసుకోమని వైసిపికి ఓటు వేయమని ఆయన సూచించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇతరదేశాలు,ఇతర రాష్ట్రాలలో వ్యాపారాలు చేసుకుంటున్నాడు. ప్రభాకర్‌రెడ్డి .నెల్లూరులో ఎంత కాలం ఉన్నారు. ప్రజలకు ఎంత అందుబాటులో ఉన్నారో తెలియజేయాలని అన్నారు. ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి లాగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అందుబాటులో ఉండరని ఆయన స్పష్టం చేశారు. నాస్వగ్రామం తాళ్ళపూడి గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశానో ఒక్కసారి చూడాలని అన్నారు.వైసిపి పార్టీ ప్రజల గుండెలలో నిలిచిపోయిందని రాబోయే 25 సంవత్సరాలు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వమే ఉంటుందని అన్నారు. వైసిపి కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందికాబట్టి వారితో సత్సంబందాలు ఉంటేనే మనకు అధికంగా నిధులు వస్తాయి. అందువల్ల ఎంపిక చేసిన బిల్లులను మాత్రమే మనం కేంద్రంలో సపోర్టు చేశాం. మేము రానున్న రోజులలో నెల్లూరు జిల్లాలో 7 నియోజకవర్గాలకు సంబందించి మ్యానిపెస్టు తయారు చేసుకొని అభివృద్ధి చేస్తామని అన్నారు. దగదర్తి ఎయిర్‌పోర్టు,స్పోర్ట్స్ కాంప్లెక్స్, అవుటర్ రింగ్‌రోడ్డు, క్రికెట్ స్టేడియం ఇవ్వన్ని మంజూరు చేయాలన్నదే లక్ష్యం.నెల్లూరుని ఆంధ్రరాష్ట్రంలోనే నెంబర్ 1 చేస్తానని అన్నారు.గత 14 సంవత్సరాలు చంద్రబాబు నెల్లూరులో కనబడరని జోస్యం చెప్పారు. విజయసాయిరెడ్డి ఎంపిగా, నేను ఎమ్మెల్యేగా గెలవబోతున్నాని అన్నారు.ఈకార్యక్రమంలో ఎఎంఎల్‌సి బల్లి కల్యాణ చక్రవర్తి, ప్రముఖ వ్యాపారవేత్త సూరా సురేంద్రరెడ్డి,బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్మన్ మోర్ల సుప్రజ, నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ షకిలాబేగం, డాక్టర్ అల్లాబక్షు, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ,పిడుగు మధు,తుమ్మల ప్రసాద్‌రెడ్డి,రెడ్డిపాళెం సర్పంచ్ రమణారెడ్డి,రేబాల నాయకులు శ్రీనివాసులురెడ్డి, నాగసుబ్బారెడ్డి, దయాకర్‌రెడ్డి,కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి పలువురు వైసిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే వైసీపీకి శ్రీరామరక్ష మంత్రి కాకాణి

**ముత్తుకూరు,మార్చి23,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించిన పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష అని కాకాణి గోవర్ధనరెడ్డి అన్నారు.శనివారం పైనాపురం,నేలటూరు పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.పైనాపురం పంచాయ తీలో నెల్లూరు సీనియర్ నాయకులు నెల్లూరు శివప్రసాద్,సర్పంచ్ విజయ్ ఘనస్వాగతం పలకారు. అలాగే నేలటూరులో కూడా సీపారెడ్డి రామ్మోహన్‌రెడ్డి,ఈపూరి కోటంరెడ్డి,ఈపూరి గిరిధర్‌రెడ్డి,జానకిరామిరెడ్డి,సర్పంచ్ బి.కనకయ్య స్వాగతం పలికారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించి,సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు.మత్సకారుల కోసం ఫిషింగ్ జట్టీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎలక్షన్లు దగ్గరపడేకొద్ది పగడి వేషగాల్లు గ్రామాల్లో సంచరిస్తున్నారని,వారి మాటలు నమ్మెదన్నారు.వైసీపీ ప్రభుత్వం పేదలకోసం ఎంతో పనిచేస్తుందన్నారు.సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మూడోవిడతలో సీటు తెచ్చుకుని పోటీచేస్తున్నాడన్నారు.5వ సారి ఆయనకు ఓటమి తప్పదని తెలిపారు.ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే చంద్రబాబు కావాలా,అభివృద్ధి అంటే ఇలా ఉండాలని చేసి చూపిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కావాలా అని ప్రజలో ఆలోచించుకోవాలన్నారు. పరిశ్రమల పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలు కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి ఆయనను గెలిపించాలన్నారు. అలాగే టిడిపి నుండి 10 మంది యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ,శివ, రఘు, నరసింహులు,పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య ,అగ్ని,సూరి,మౌలాలి,ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# శిక్షణా తరగతులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించండి

**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 23,ప్రభాతవార్త:** ఎన్నికల శిక్షణా తరగతులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ 117 నియోజకవర్గం రిటర్నింగ్ వికాస్ మర్మత్ మాస్టర్ ట్రైనర్స్ కు సూచించారు.నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మాస్టర్ ట్రైనర్స్ కు రిటర్నింగ్ అధికారి నేతృత్వంలో జిల్లా ఎన్నికల ట్రైనింగ్ స్పెషల్ ఆఫీసర్,ఎస్.వి.ఈ.ఈ.పి నోడల్ అధికారి బాపిరెడ్డి శిక్షణను శనివారం అందించారు.వచ్చే వారంలో నిర్వహించనున్న ఎన్నికల శిక్షణలో భాగంగా పోలింగ్ అధికారులు,సహాయ పోలింగ్ అధికారుల విధివిధానాలను వివరించారు.శిక్షణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన ఏర్పాట్లు,మెటీరియల్ పరిశీలించకపోవడం,మెటీరియల్ స్వాధీనం పొందాక పోలింగ్ కేంద్రాలకు తరలించడం,మార్క్ పోల్ విధానం,ఈ.వి.ఎమ్ ల రీ ప్లేస్‌మెంట్,వి.వి ప్యాట్ల ఏర్పాటు,పోలింగ్ కేంద్రాల్లో డిస్ప్లే బోర్డులు తదితర అంశాల పై అవగాహన కల్పించారు.అనంతరం సెక్టర్ అధికారులు.సెక్టర్ పోలీస్ అధికారులకు శిక్షణా తరగతులను నిర్వహించి వారి విధి విధానాలను వివరించారు.బహిరంగ సభలు,ర్యాలీలు,సమావేశాలకు అనుమతులు మంజూరు చేయడం,నియోజకవర్గ పరిధిలో క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించడం,అభ్యర్థులు వినియోగిస్తున్న కార్లు ఇతర అంశాలపై దృష్టి సారించి ఎప్పకటిప్పుడు నివేదికలను అందించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ విక్షణలో డి.ఎస్.పి.డి శ్రీనివాసులు రెడ్డి,నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద,ఏ.ఈ.ఆర్.ఓ వేంకటేశ్వర రావు,తహసీల్దార్ పద్మనా భుడు ,టి.పి.ఆర్.ఓ ప్రసాద్,మేనేజర్ ఇనాయ తుల్లా,ఎన్నికల డి.టిలు స్వర్ణ,మాధవి,చక్రపాణి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

**నెల్లూరు రూరల్,మార్చి 23,ప్రభాతవార్త:** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రానికి అందిస్తున్న సంక్షమ అభివృద్ధి ని చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వైయస్సార్సీపి ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి తెలిపారు.నెల్లూరు సిటీ రామ్మూర్తి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ ఇంచార్జ్ కళ్యాణ్ సుందర్ నేతృత్వంలో ఆ పార్టీకి చెందిన 150 మందికి పైగా కార్యకర్తలు ఈ రోజు నెల్లూరు సిటీ పార్టీ అభ్యర్థి ఎండి ఖలీల్,జిల్లా పార్టీ అధ్యక్షుడు,ఎమ్మల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.కళ్యాణ్ సుందర్ తో పార్టీ కార్యకర్తలకు కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రతిపక్షాలు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీలోకి చేరడం శుభ పరిణామం.భవిష్యత్తులో పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయి ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి

**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 23,ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ రూరల్ నియోజకవర్గ పరిధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్స్,కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను నెల్లూరు సిటీ-117 అసెంబ్లీ నియాజకవర్గం ఈ.ఆర్.ఓ,కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్,ట్రైనీ కలెక్టర్ సంజనా సింహా లతో కలిసి పరిశీలించారు.ఎన్నికల ఏర్పాట్లు,పోలింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఈ.వి.ఎమ్ మెషిన్లలను భద్రపరిచేందుకు,ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించేందుకు కళాశాల భవనంలోని సౌకర్యాలను కమిషనర్ పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు ఏర్పాట్లపై తగు సూచనలను జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ లవన్న,నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద,ప్లానింగ్,ఇంజనీరింగు విభాగం అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలోనే మైనార్టీలకు పూర్తి భద్రత

**కందుకూరు,మార్చి23,ప్రభాతవార్త** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైనార్టీలకు పూర్తి స్వేచ్ఛ,భద్రత ఉందని తెలుగుదేశం అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య అన్నారు.శనివారం సాయంత్రం 6వ వార్డులో ఆమె విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలో మైనార్టీలకు పూర్తి భద్రతతోపాటు,అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు గుర్తుచేశారు.ఆ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు .కందుకూరుపట్టణంలో గత కొన్నేళ్లుగా కొన్ని రాజకీయపార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకింగ్‌గా వినియోగించుకున్నారే తప్ప వారి అభివృద్ధికి తోడ్పడలేదన్నారు.రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం సాధించిన అనంతరం మైనార్టీలపై పూర్తిస్థాయి దృష్టి సారించి వారికి మౌళిక సదుపాయాలతోపాటు వ్యక్తిగత సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.పట్టణంలో గత తెలుగుదేశం హయాంలో ముస్లింలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు కల్పించామని,వివిధ వార్డుల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తామని,చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.అలాగే మసీదుల అభివృద్ధి ముస్లింలకు ప్రభుత్వ రుణసదుపాయంతోపాటు గతంలోకంటే భిన్నంగా ప్రభుత్వం తరుపున అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు

**కావలి రూరల్ మార్చి 23 ప్రభాతవార్త :** కావలి కసాయివీధిలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో శనివారం భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో కామ్రేడ్ అమరజీవి భగత్ సింగ్ చిత్ర పటానికి డివైఎఫ్ఐ నాయకులు వై.కృష్ణమోహన్, ఉదయ్‌లు పూలమాలలు వేసి ఘనంగా 93వ వర్ధంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిస్తామని నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు వై.కృష్ణమోహన్ మాట్లాడారు. కామ్రేడ్ అమరజీవి భగత్‌సింగ్ పంజాబ్ రాష్ట్రంలో సామాన్య కుటుంబంలో జన్మించి చిన్న వయసులోనే దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహనీయుడని తెలియచేశారు. చిన్న వయసులోనే బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగాను, మరో పక్క విద్యార్థి సమస్యలపై దేశ ప్రజలకోసం పోరాడి 1932 మార్చి 23వ తేదీన ఉరితాడును ముద్దాడిన పోరాట యోధుడని తెలియచేశారు. నేడు కేంద్రంలో పాలిస్తున్న మతోన్మాద బిజెపి పాలనకు వ్యతిరేకంగా అవినీతిలో కూరుకుపోతున్న ప్రభుత్వాలపూ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు సమైక్యంగా పోరాటాలను పెద్దఎత్తున చేయాల్సిన అవసరం ఉందని తెలియచేశారు. ఈ దేశ భవిష్యత్యుకొరకు విద్యార్థులు, యువజనులు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పి.పెంచల నరసింహం, ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్ ,విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

**బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం లోని కాళాయకాగొల్లు అంగ న్‌వాడీ కేంద్రంలో పోషకాహార పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని సూ ్పర్‌వైజర్ కె.ఉమా పరిశీలిం చారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతు పౌష్టి కాహార ప క్షోత్సవాలు ప్రతి అంగ న్‌వాడీ కేంద్రంలో నిర్వహి స్తున్నట్లు ఆమె తెలిపారు. దీనిలో గర్భ వతులు ,బాలింతలు, తప్పక పాల్గొనాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల జరిగే మంచి ఫలితాలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, జె.కమలమ్మ, బి.పావనీ, ఎస్‌కె. మైమూన్, మాదవి,భవానీ,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీలోకి చేరిన రాముడుపాళెం టిడిపి కార్యకర్తలు

**కావలి మార్చి 23 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయితీ పెద్దరాముడుపాళెంకు చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు వైసిపి పార్టీలోకి చేరారు. ఆప్‌కాబ్ ఛైర్మన్ కొండూరు అనిల్‌బాబు, తుమ్మలపెంట సర్పంచ్ కొమరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి వైసిపి పార్టీలోకి చెరారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తుమ్మలపెంట పంచాయితీ టిడిపికి సంబంధించిన కాటంగారి రామకృష్ణ, శారుముడి, పొట్టియ్య, బుల్లెట్టు, ప్రభాకర్, కాళీచరణ్, ఆంజనేయులు, రాకేష్, రవి, బుజ్జి, శారుడి, యిసుక, వెంకటేశ్వర్లు, శ్రీను, కె పొట్టెయ్య, శూలం, బాలాజి, బలరాం, జాలయ్య, రామయ్య, లక్ష్మయ్య, తదితరులకు ఎమ్మెల్యే వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిలను గెలిపిస్తామని తెలిపారు. కృష్ణారెడ్డి వైఖరి నచ్చక వైసిపిలోకి చేరాం. టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి వైఖరి నచ్చక వైసిపిలోకి చేరినట్లు ఆర్‌విడియస్ నిర్వాహకులు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం కోళ్లదిన్నె గ్రామానికి చెందిన 40మంది కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసానికి వచ్చి వైసిపి పార్టీలో చేరారు. వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మంచితనాన్ని, సంస్కారాన్ని చూసి వైసిపిలో చేరామన్నారు. వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, కోళ్లదిన్నెకు చెందిన సుబ్బరాయుడు, మస్తాన్, కన్నయ్య, భాస్కర్, ప్రభాకర్‌రెడ్డి, యలమదాయ, రాంబాబు, రవి, వెంకటరమణయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారులు డిష్యూం - డిష్యూం

**వరికుంటపాడు,మార్చి 23,ప్రభాతవార్త :** సర్వే నిమిత్తం ప్రభుత్వం సరఫరా చేసిన సర్వే రాళ్ళు వలన మండలంలో రెవిన్యూ అధికారులు డిష్యూం డిష్యూం కు దిగిన ఘటన శనివారం తహశీల్ధార్ కార్యాలయంలో చోటుచేసుకుంది.మండలంలోని విరువూరు గ్రామంలోవైఎస్సార్ జగనన్న భూరక్ష సర్వే జరగక పోయినప్పటికి అక్కడ సర్వే హద్దుల రాళ్ళు ను చేర్చడం వలన ఇటీవల ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఆ రాళ్ళ పై ముఖ్యమంత్రి పేరు ఉన్న కారణంగా ఎన్నికల కోడ్ అమలు కాలేదనీ ఫిర్యాదులు వచ్చాయనీ అయితే ఆ విషయం పై ఉన్నతాధికారులు తీవ్రంగా విఆర్ఓ ను,సచివాలయ సర్వేయర్ ను మందలించారనీ వెంటనే ఆ అధికారులు ఆ రాళ్ళ ను ఒక చోటుకి చేర్చి పట్టలు కప్పారు.అయితే శనివారం తహశీల్ధార్ కార్యాలయం లో ఈ విషయం పై విరువూరు విఆర్ఓ నారాయణ తన సహోచర విఆర్ఓలతో జరిగిన విషయాన్ని తెలుపుతుండగా మండల సర్వేయర్ విష్ణు జోక్యం చేసుకొవడంతో వివాదం రాజుకుంది.ఆ వివాదం కాస్తా ఒకరిని ఒకరు తోసుకునే వరకు వెళ్ళడం,తిట్టుకుంటుండగా సిబ్బంది అక్కడికి వచ్చి ఇరువురికి సర్ధి చెప్పి పంపారు.ఇలా మండలస్థాయి అధికారి కింది స్థాయి విఆర్ఓ పై దురుసుగా ప్రవర్తించడం ఆ కార్యాలయం పని తీరును ఎండగడుతుంది.

## నిరుపేదలకు భోజనం పంపిణీ

**ఉలవపాడు, మార్చి 23, ప్రభాతవార్త :** యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ టంగుటూరి వారి సౌజన్యంతో ఉలవపాడు మండలం ఎల్. రాజుపాలెం గ్రామానికి చెందిన దిగింగిత లక్కం రాజు వెంకటనరసరాజు జ్ఞాపకార్థం శనివారం ఉలవపాడు, సింగరాయకొండ, టంగుటూరు గ్రామాలలో ఉన్న వృద్ధులకు, వికలాంగులకు, నిరుపేదలకు, సాధువులకు భోజనం ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. వెంకట నరసరాజు జ్ఞాపకార్థంగా అనాధల ఆకలి తీర్చడానికి ముందుకు వచ్చిన వారి సతీమణి సుశీలమ్మకి, వారి కుటుంబ సభ్యులకి యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు దేవంపల్లి చంద్రశేఖర్, చాట్రగడ్డ అనిల్, తలారి కోటేశ్వరరావు, చాట్రగడ్డ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు విద్యుత్‌కి అంతరాయం

**కలువాయి మార్చి 23 ప్రభాతవార్త :** కలువాయిలో ఆదివారం,సోమవారం ఉదయం 6 నుండి పది గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఇన్‌చార్జి ఏఇ యశ్వంత్ తెలిపారు. విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ఎమ్మెల్యేను అసభ్యకరంగా మాట్లాడడం మంచిది కాదు

**విడవలూరు మార్చి 23,ప్రభాతవార్త:** కోవూరు శాసనసభ్యులు నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని అర్హత లేని వాళ్ళు అసభ్యకరంగా మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని వైకాపా మహిళ నాయకురాలు ధనలక్ష్మి,పద్మాలు ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో హెచ్చరించారు.శనివారం విడవలూరు కామాక్షి నగర్ కాలనీలో వైకాపా మహిళలు ఆందోళన చెందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేను నాలుక కోప్తామని మాట్లాడడం అలాంటి ప్రజలతో సమావేశంలో చెప్పడం సరైన విధానం కాదని గట్టిగా మందలించారు.మరోసారి ఎమ్మెల్యే గురించి అసభ్యకరంగా మాట్లాడితే మీ గురించి కూడా చెప్పాల్సిన అవసరం వస్తుందని దీన్ని గుర్తు పెట్టుకొని ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రద్దుచేసిన మెమోరైళ్ళను పునరుద్ధరించాలి

**బిట్రగుంట,మార్చ్23,ప్రభాతవార్త:** విజయవాడ రైల్వేడివిజన్ పరిధిలోని విజయవాడ, గూడూరు, చెన్నై, బిట్రగుంట వంటి ప్రాంతాలకు రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనులు కారణంగ గత పది నెలలక్రితం తాత్కాలికంగ రద్దుచేయబడిన మెమోరైళ్ళను తక్షణమే పునరుద్ధరించాలని బిట్రగుంటరైల్వే అభివృద్ధి కమిటి ఉన్నతాదికారులకు విజ్ఞప్తిచేశారు.ఈమేరకు విజయవాడ ఎడిఆర్ఎంకు రైల్వేస్టేషన్ మేనేజర్ మురళీధర్‌రెడ్డి ద్వారా శనివారం వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగ వారు మాట్లాడుతు సామాన్య ప్రజలకు అందుబాటులోవుండే మెమోరైళ్ళు రైల్వేట్రాక్ పనులు పూర్తయి నప్పటికి పునరుద్ధరించకపోవడంవల్ల మహిళలు,వృద్ధులు,మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇదివరకు గుంటూరునుండి తిరుఎతికి వెళ్ళే పాసింజర్‌రైళ్ళతోపాటు బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో ఇంటర్‌సిటి, జనశతాబ్ది వంటి ఎక్స్‌ప్రెస్‌రైళ్ళుకూడా నిలుపు దల చేయాలని వినతిపత్రంలో వారు డిమాండ్‌చేశారు.ఈకార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధికమిటి అధ్యక్షుడు ఎస్‌కె నూరుద్దీన్,బిజెపి మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు,వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శశికుమార్,జైభీమ్ అంబేత్కర్ సేవాదళ్ అధ్యక్షుడు బత్తుల రవిచంద్ర పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే ఆటల పోటీలు

**బిట్రగుంట,మార్చ్23,ప్రభాతవార్త:** మండలం కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గౌరవ రం గ్రామంలో స్పెషల్ క్యాంప్‌లో భాగంగ ఆరవరోజు ఎలిమెంటరీస్కూల్ బాలబాలికలకు క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కుమార్‌తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచేడులో పోషణ్ పక్వాడ్

**బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త :** మండలంలోని పంచేడు ఎస్‌టి కాలనీ,పంచేడు మెయిన్, పంచేడు హెచ్‌డబ్ల్యూ అంగన్ వాడీ సెంటర్‌లలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమాన్ని సూపర్‌వైజర్ ఉమా పరిశీలిం చారు. పలువురు గర్భవతులు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పోషకాహారం పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మస్తానమ్మ, మణెమ్మ,యశోద ,గర్భవతులు తల్లులు పాల్గొన్నారు.

## అంకభూపాలపురంలో తెదేపా సంబరాలు

**వలేటివారిపాలెం మార్చి 23,ప్రభాతవార్త :** మండలం లోని అంకభూపాలపురంలో శనివారం తెదేపా కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.చీరాల,కందుకూరు తెదేపా ఇన్‌చార్జీలు ఎం.ఎం.కొండయ్య, ఇంటూరి నాగేశ్వర రావులును రానున్న ఎన్నికల్లో ఆయా నియోజక వర్గాలనుంచి పోటీ అభ్యర్థులుగా తెదేపా అధిష్టానం ఖరారు చేసింది. ఈ నేపద్యంలో సీనియర్ అడ్వకేట్ ప్రగడా శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు ఈ సంబరాలు నిర్వహించారు.బాణాసంచాలు కాల్చారు. స్వీట్లు పంచుకున్నారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఎం.ఎం.కొండయ్యకు అవకాశం ఇచ్చి బీసీలపై తెదేపా గల అభిమానంను చాటుకున్నారని లాయర్ అన్నారు.అదేవిధంగా కందుకూరు నుంచి యువనేత, నిత్యకృషీవలుడు ఇంటూరి నాగేశ్వరరావుకు అవకాశం కల్పించి, ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఖరారుచేయడం హర్షించదగ్గపరిణామమని ఆయన అన్నారు. ఇందుకు చంద్రబాబుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోహన్, చెంచు శ్రీను ,రవికుమార్‌తోపాటు పలువురు ఉన్నారు.

## క్షతగాత్రులకు ఎమ్మార్పీఎస్ పరామర్శ

**వలేటివారిపాలెం మార్చి 23,ప్రభాతవార్త :** అంకభూపాలపురంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన క్షతగాత్రులు మంగి పేరయ్య,మంగి మాలకొండయ్యలను ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు జలదంకి నరసింగరావుమాదిగ, జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజులు పరామర్శించారు.సంఘటనా వివరాలు ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తమను సంప్రదించాలని జలదంకి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తును ఆలోచించే సంక్షేమ పథకాలు

**మర్రిపాడు, మార్చి23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను రూపొందించి అందించిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆయన కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అలాంటి మరిన్ని పథకాలను తీసుకువచ్చారని ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తును ఆలోచించే ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను రూపొందించారని , రానున్న ఎన్నికల్లో ప్రజలంతా మళ్ళీ ఆయన్ను ఆశీర్వదించాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మర్రిపాడు మండలం కృష్ణాపురం, బెడుసుపల్లి, గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు , నాయకులతో కలసి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను సంక్షేమ పథకాలు అందుతున్న తీరును గురించి తెలుసుకున్నారు. రాష్ట్రంబలో ప్రతి ఎకరాకు సాగునీటిని అందించాలనే లక్ష్యంతో గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం పేరుతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని ప్రసస్తుతం ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి వాటన్నింటిని పూర్తి చేసుకుంటూ వస్తున్నారన్నారు. ఈప్రాజెక్టుల్లో భాగంగా మన ప్రాంతానికి ఎంతో ఉపయోగపడే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని, రానున్న రోజుల్లో దీని ద్వారా మన జిల్లాకు సాగునీరు అందుతుందని అదే విధంగా ఉదయగిరి, ఆత్మకూరు మెట్ట నియోజకవర్గాల కోసం హైలెవల్ కెనాల్ నిర్మాణం కూడా జగన్మోహన్‌రెడ్డి అతి త్వరలో పూర్తిచేస్తారని దీని ద్వారా మెట్ట నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రజలదరూ గుర్తుంచుకునేలా ఎన్నో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలన్ని నిర్వహించారన్నారు. వైసిపి తరపున నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా పోటీచేస్తున్న రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడని ఆయన మన ప్రాంతానికి పార్లమెంట్ అభ్యర్థిగా రావడం శుభపరిణామమని, ఆయనతోపాటు ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డి పోటీ చేస్తున్నారని వీరికి మీ సహకారం అందిస్తే రానున్న రోజుల్లో మన జిల్లాకు మన నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు.

## నంబర్ టూలో వుండి నిరాధార ఆరోపణలు చేయడం దారుణం..వంటేరు

**జలదంకి,మార్చ్23,ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి తర్వాత నంబర్‌టు ప్లేసులో వున్న పెద్దమనిషి విజయసాయిరెడ్డి దిగజారి నిరాదార ఆరోపణలుచేయడం దురదృష్టకరమని కావలి మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాలరెడ్డి అన్నారు.శనివారం వంటేరు తన స్వగ్రామమైన బ్రాహ్మణక్రాకలోవిలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి తనపై విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు.నిరూపించగలవా అని సవాల్‌వి సిరాడు.ఉదయగిరి వైసిపి టికెట్ ఆశించి మీదగ్గరకు వచ్చిన సందర్భంలో 30కోట్ల ముడుపులు డిమాండ్‌చేసింది నీవుకాదా ఎందుకయ్య ఆర్థికనేరాలలో ఆరితేరిననువ్వు మచ్చలేని తనపై బురదజల్లుతున్నావని ఎద్దేవచేశాడు. స్వాతంత్ర్య పోరాటాలు చేసిన ఘనతగల కుటుంభంమాది,సుదీర్ఘ రాజకీయానుబవం వుండి మచ్చలేని మనిషిగ అందరిచేత కొనియాడబడుతున్న నన్ను వేలెత్తిచూపించడం మీదిగజారుడు తనానికి నిదర్శనమని దెప్పిపొడిచారు.ఆడటర్‌గ నేర్పరితనంలేక జగన్‌మోహన్‌రెడ్డిని జైలుపాలు చేసిన వైనం, నీదిగజారుడు పర్వంతో నీసొంతూరి తాళ్ళపూడి ప్రజలు తలదించుకొని చీకొట్టారని అన్నారు.కానీ నాచరిత్ర అదికాదు జిల్లాలో ఎవరినడిగినా చెబుతారు వాటీజ్ వేణుగోపాలరెడ్డని గుర్తుచేశారు.పదేళ్ళు మీపార్టీలో పనిచేశ ఒక సామాన్యమైన కార్యకర్తకు ఇచ్చిన గౌరవమైనా ఇచ్చారాఅని ప్రశ్నించాడు.ఫోన్‌లోకూడా అందుబాటులో వుందని మీరు నిన్నబ్రాహ్మణక్రాకలో 365రోజులు ప్రజాసేవలో వుంటానని ప్రకటించడం పచ్చి అబద్ధంకదా అని అన్నారు.కావలి శాసనసభ్యుడిగ వున్నకాలంలోనియోజకవర్గ అభివృద్ధికి ఎంతో చేశానని,అలాగే ఆర్‌టిసి చైర్మన్‌వుండి ప్రయాణీకుల సౌకర్యార్థం పాటుపడ్డవైనం అందరికి ఎరుకేనని తెలియజేశారు.కావలి దాహర్తిని తీర్చేందుకు సమ్మర్‌స్టోరేజ్ నిర్మాణం,రైతల సాగునీటి కష్టాలతో అల్లాడుతుంటే సోమశిల జలాశయంలో డెడ్ స్టోరేజ్‌వున్న స్థితిలోకూడా సాగునీరు తెచ్చి పంటలను కాపాడి రైతుల కళ్ళలో ఆనందం నింపానని ఒక్కసారి వచ్చి ఈప్రాంత వాసులను అడగండిచెబుతారు తమగురించని అన్నారు.ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్,నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ఎన్ఆర్ఐలు అంటు ఏవేవొ మాట్లాడావు మరి మీరు డిర్ఐకాదా ఎద్దేవచేశారు.కష్టపడి సంపాదించిన దాంట్లో వేమిరెడ్డి ప్రజాసేవకు వెచ్చిస్తు ఔరా అని శ్లాఘింబడుతున్నాడని నీవేనాడైనా పైసా ప్రజలకొరకు వెచ్చించావ అని సూటిగ ప్రశ్నించాడు.ఇలాంటి వ్యక్తిత్వమున్న తమరుఇప్పటికైనా అసత్య ఆరోపణలు మాని హూందాగ మసలుకుంటే మంచిది లేదంటే అందరిలో చులకనై బ్రష్టు పట్టడం ఖాయమని హితవుపలికారు.ఆఫ్టర్ ఎలక్షన్ మీరెవరికి కనిపించరని కేవలం టివిలలో మాత్రమే ప్రజలు చూసేపరిస్తితి ఏర్పడుతుందని అన్నారు.ఈసమావేశంలోపంచాయతీ సర్పంచ్ సుదాకర్,వంటేరు జయచంద్రారెడ్డి,స్థానిక యువ నేతలు గొట్టిగుండాల మదవరెడ్డి,మేకల శ్రీనాద్‌రెడ్డి,జిలుమూడి కృష్ణా రెడ్డి,తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటా

**కందుకూరు,మారి23,ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గంలో గతంలోలా కాకుండా ఇప్పటి నుండి ప్రతి వైసీపీ నాయకుడు,కార్యకర్తకు తాను అండగా నిలబడతానని వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్ అన్నారు.కందుకూరులోని తన కార్యాలయంలో పలువరు నేతలు,కార్యకర్తలతో సమావేశమైయ్యారు. నియోజకవర్గంలోని లింగసముద్రం,గుడ్లూరు,ఉలవపాడు,కందుకూరు పట్టణంలోని పలు ప్రాంతాలవారు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీని గెలిపించాలని, తాను ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.చిన్నచిన్న పొరపాట్లు సరిదిద్దుకుని పార్టీ వైపు రావాలని ఆయన పిలుపునిచ్చారు.కందుకూరు పట్టణంలో శనివారం సాయంత్రం పలు ప్రాంతాల్లో బుర్రా మధుసూధన్,ఆయన సతీమణి ఇంటింటి ప్రచారం మొదలుపెట్టారు.కాగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కందుకూరులో వైసీపీ గెలవబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఎంసిబి చర్చి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

**ఉదయగిరి,మార్చి23,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని ఎస్టీ కాలనీలోగల మథర్‌థెరీసా ఫౌండేషన్‌లో బిఎంసిబి డిఎంసిబి చర్చి ఎగ్జిక్యూటివ్ నెంబర్ నల్లిపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గుడ్‌ఫ్రైడే,ఈస్టర్ పండుగలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూసిన మార్గంలో ప్రజలు నడవాలని,సమాజంలో పేదలను ఆదరించాలని,పొరుగువారిని ప్రేమించాలని,మంచినవడిక కలిగి జీవనం సాగించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎంసిబి చర్చి సంఘకాపరి పరిమి సుధీర్‌కుమార్,సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె.రాబర్ట్,ప్రభాకర్,బి.యేసు దాసు,మాజీ జడ్పీటీసీ ఎల్.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మేకపాటి

**ఉదయగిరి,మార్చి23,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలో మాజీ సర్పంచ్ గాజుల జాఫర్ కుమార్తె గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడం జరిగింది.శనివారం నాడు ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఆ కుటుంబానికి భరోసా ఇస్తూ కుటుంబానికి అన్ని వేళలా తాను తోడుగా ఉంటానని,అధైర్య పడవద్దని,ఏ కష్టం వచ్చినా తనకు చెప్పుకోవడానికి తన ఇంటితలుపులు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయసింహారెడ్డి,ఉదయగిరి మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్,సాహితి అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్‌రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్‌రెడ్డి,వైసీపీ నాయకులు జి.శ్రీనివాసులురెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు షేక్.సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పోషణ్ ఫక్వాడా వారోత్సవాలు

వెంకటేశ్వరపురం(రాపూరు),మార్చి23ప్రభాతవార్త : ఐ.సి.డి.ఎస్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో గత వారంరోజులుగా నిర్వహిస్తున్న ఫోషణ్ ఫక్వాఢాకార్యక్రమాలు శనివారంతో ముగిసాయి. ముంగిపు రోజున రాపూరు సెక్టార్ పరిదిలో సిడిపిఓ సునంధ ఆదేశాల మేరకుసెక్టార్ సూపర్‌వైజర్ శారద దేవి నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులకు,బాలింతలకుపౌష్టికాహార అవస్యకతను వివరించారు. మంచి పోషకాలు వున్న ఆహారం తీసుకోవడం ద్వారా చిన్నారులు,గర్భవతులు,బాలింతలు ఆరోగ్యంగా వుండవచ్చని తెలిపారు. చిన్నారులకు,బాలింతలకు,గర్భవతులకు అంగన్‌వాడీ కేంద్రాలలోమంచి పౌష్టికాహారాన్ని అందిస్తారని అందరూ ఈ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సైదాదుపల్లి సచివాలయం హెల్త్ సెంటర్ యం.ఎల్.హెచ్.పి రత్న, ఆరోగ్య కార్యకర్త రాజ్యలక్ష్మీ,సైదాదుపల్లి 1, సైదాదుపల్లి 2, వెంకటేశ్వరపురం,అంజనేయపురం,రామిరెడ్డి పల్లి అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.మాధవి,డి.వి.రమణమ్మ, కె.విజయమ్మ, పి. రమ, పి.సుజాత,హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులున్నారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

పెంచలకోన(రాపూరు),మార్చి23ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారం పెంచలకోనలోని స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామునస్వామి వారి మూలమూర్తికి అభిషేకం, పూలాంగి సేవ,గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామివారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరివేదపండితులు వేదమంత్రోచ్చరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయం త్రంస్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ,స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీ కమీషనర్ విజయ సాగర్ బాబు,,ఇతర సిబ్బంది పర్యవేక్షించగా,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## పెనుబర్తి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ్ ఫక్వాఢా

పెనుబర్తి(రాపూరు),మార్చి23ప్రభాతవార్త : మండలంలోని పెనుబర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో రాపూరు ఐసిడిఎస్ సిడిపిఓ సునంధ ఆదేశాల మేరకు శనివారం గోనుపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ పోషణ్ ఫక్వాఢా నిర్వహించారు. ఈ సందర్భంగాఅంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లులకు, గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహార అవశ్యకతను వివరించారు. ప్రతి ఒక్కరు పెరట్లో దొరికే ఆకు కూరలు, కాయకూరలతో మంచి పౌష్టికాహారం పొందవచ్చని తెలిపారు. ప్రతిఒక్కరు పెరట్లో కూరగాయలు సాగు చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు వున్నారు.

## వైసీపీకి కార్యాలయానికి ఎన్నికలు నిబంధనలు వర్తించవా

నెల్లూరు మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం : నగరంలోని 47వ డివిజనుకి చెందిన వైసీపీ కార్యాలయానికి ఎన్నికల నిబంధనలు వర్తించావాని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్ అధికారులను ప్రశ్నించాడు. శనివారం నగరంలోని రామామూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో యశ్వంత్ సింగ్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కార్యాలయానికి వర్తించని ఎన్నికల నియమావళి, దేశ ప్రధాని నరేంద్రమోదీ ఫోటోలకు తెల్లటి స్టిక్కర్లు అంటించిన కార్పొరేషన్ అధికారులు వైసీపీ తొత్తులాని ఆయన ప్రశ్నించాడు. కార్పొరేషన్ అధికారులు కార్యకర్తల వలే వైసీపీ కార్యాలయానికి విధులు నిర్వహిస్తున్నారని యశ్వంత్ విమర్శించాడు. ఈ విషయమై ఎన్నికల అధికారులు జోక్యం చేసుకుని కార్పొరేషన్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువజనమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లూరు నవీన్, నరేష్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అత్తిపల్లి

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : కోవూరులో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వైసీపీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి, కోవూరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ శనివారం కోవూరు ప్రచార విభాగం అధ్యక్షులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వీరిరువురిని గెలిపించేలా ప్రజలు సహకరించాలన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటి ముంగిటికే అందిస్తున్న ఈ ప్రభుత్వాన్ని మీరు మరలా ఆశీర్వదించాలని ఈ సందర్భంగా వారికి కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కోవూరు ఉపసర్పంచ్ మైనుద్దీన్, రామలింగారెడ్డి, సుబ్బారావు, శివకోటారెడ్డి , తదితరులు ఉన్నారు.

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు

కావలి మార్చి 23 ప్రభాతవార్త : కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె.పద్మావతి తెలిపారు. నాలుగవ తరగతి చదువుతున్న బాలికలు ఐదవ తరగతిలో ప్రవేశం పొందుటకు ఆన్‌లైన్‌లో ఈ నెల 31వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీన ఐదవ తరగతి విద్యార్థుకు జిల్లా కేంద్రాలలో జరిగే వ్రాత పరీక్ష ఆధారంగా విద్యార్థులకు వచ్చిన మార్కులలో మెరిట్‌ను పరిగణనలోకి తీసుకుని సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం : రూరల్ నియోజకవర్గ పరిధిలోని 1వ డివిజను, నారాయణరెడ్డిపేట మసీదులో శనివారం తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లింలకు శ్రీధర్‌రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశాడు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, కోడూరు కమలాకర్‌రెడ్డి, కుడుములు చిరంజీవి, గంగి జయరామిరెడిడ, గౌస్, అబ్దుల్‌జబ్బార్, జావీద్, కరిముల్లా, పఠాన్ జాఫర్‌ఖాన్, ఒట్టూరు సురేంద్రయాదవ్, కంటేపల్లి శ్రీనివాసులుయాదవ్, రాచూరు జానకిరామయ్య, యనమల శేష/, జానా గిరిబాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన పసుపులేటి

నెల్లూరు మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం : మాజీ కౌన్సిలర్ పసుపులేటి శ్రీనివాసులు శనివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాడు. ఈ సందర్భంగా పసుపులేటి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో శ్రీధర్‌రెడ్డి విజయానికి కృషి చేస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో చిన్న మస్తాన్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణదే గెలుపు

నెల్లూరు మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం : రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, నగర ఎమ్మెల్యేగా గెలిచేది నారాయణేనని అందరి నోట నుంచి అదే మాట వస్తోందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి అన్నారు. శనివారం నగరంలోని 40వ డివిజనులోఅ బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా తప్పకుండా నారాయణ సారే గెలిచి తీరుతాడంటున్నారన్నారు. ఆయన గెలిస్తేనే నగరం దోమల రహిత నగరంగా అవడమే కాకుండా, దోమల బెడద నుంచి ప్రజలకి శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సమస్య నుంచి బయట పడాలంటే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి కావాలన్నారు. ఈ సిస్టమ్‌ని పూర్తిచేసి దోమలు లేని నగరంగా తీరిదిద్దాలంటే అది నారాయణకే సాధ్యం అవుతుందని ఆమె అన్నారు. గతంలో నారాయణ నగరాన్ని ఎంతో అభివృద్ధి ఇప్పటికీ ప్రజలు గుర్తుంచుకున్నారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులు సైతం నారాయణ గెలవడం తధ్యమంటున్నారని రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. వృద్ధురాలు మృతి

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : అసలే వృద్ధురాలు.. గత పది రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొంది సురక్షితంగా ఇంటికి చేరదామనుకునేలోగా ఆటో రూపంలో ఆ వృద్ధురాలు మృత్యువాత పడిన సంఘటన కోవూరు మండలం ఇనమడుగు సెంటర్ ప్రాంతంలోని జాతీయ రహదారిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సమాచారం మేరకు విడవలూరు మండలానికి చెందిన బండ్ల లక్ష్మమ్మ(72) గత పది రోజులగా సీరియస్‌గా ఉంటూ ఆస్పత్రిలో చికిత్స పొంది అంతా బగుంది ఇక ఇంటికి వెళ్లొచ్చు అన్న నేపథ్యంలో ఆటోలో బయలుదేరుతుండగా కోవూరులోని ఇనమడుగు సెంటర్ జాతీయ రహదారిలో ఆటో అతివేగంతో బోల్తా పడింది. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్‌తో పాటు అందులో ఉన్న ఇద్దరికి తేలికపాటి గాయాలు కాగా.. లక్ష్మమ్మ మాత్రం తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందింది. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోవూరు ఎస్సై తెలిపారు.

## బలవర్ధకమైన పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త : గర్భవతులు, బాలింతలు తీసుకునే ఆహారంలో తప్పనిసరిగా పౌష్టికాహార పాళ్లు ఎక్కువగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల తెలిపారు. కోవూరు మండలం మోడేగుంట పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకే ఈ పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు స్థానికంగా లభించే పాలు, గుడ్లు, ఆకుకూరలు, తదితర పోషకాలపై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, మునికుమారి, కవిత, కృష్ణవేణిలు ఉన్నారు.

## క్షయవ్యాధి ని అంతం చేయడమే లక్ష్యం ...




వరికుంటపాడు,మార్చి 23,ప్రభాతవార్త : 2025 సంవత్సరం లోగా క్షయ వ్యాధిని నిర్మూలించడమే ప్రభుత్వం ధ్యేయమనీ సిహెచ్‌వో రాజశేఖర్ రాజు అన్నారు.శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం లో భాగంగా వైద్యాధజకారిణి షేక్ కరిష్మా సూచన మేరకు అవగాహన ర్యాలీ ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం,దగ్గినప్పుడు గళ్ళలో రక్తం పడడం,బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు.క్షయవ్యాధి నిర్ధారణ అయితే చికిత్స పూర్తి అయ్యో వరకు ప్రభుత్వం ఉచితంగా మందులను అందజేస్తుందని,అలాగే ప్రతి నెల పోషకాహారం ను అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమములో స్టాఫ్ నర్స్ రోజా రమణి,ఎల్‌టి లింగరాజు,హెల్త్ అసిస్టెంట్ శ్రీ రామరాజు,ఎయంఎన్ఓ సత్యం,ఎఫ్‌యంఓ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలను ముందుకుతీసుకుపోవాలి



జలదంకి,మార్చ్23,ప్రభాతవార్తః బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగ పోరాడి అశువులు బాసిన భగత్‌సింగ్ ఆయశాలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా వుందని వ్యవసాయ కార్మికసంఘ నేతలు పిలుపునిచ్చారు.స్థానిక సురే చెంచురెడ్డి భవన్‌లో శనివారం భగత్‌సింగ్‌వర్ధంతిని ఘనంగ నిర్వహిం చారు. ఈ సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. జిల్లానేత టి మాల్యాద్రి మాట్లాడుతు తెల్లదొరల పాల నకు వ్యతిరేకంగ పోరు సల్పడమే కాకుండ మతోన్మాదాన్నికూడా ఆయన వ్యతిరేకించారని తెలిపారు,రావి మాల్యాద్రి మాట్లాడుతు దేశాన్ని పాలిస్తున్న బిజిపి పాలకులు ప్రశ్నించే గొంతులకు సంకెళ్ళు వేస్తూ జైలుపాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.మోది ప్రభుత్వం ప్రలకు అవసరమైన తిండి,బట్ట,గూడు వంటివి గాలికొదిలేసి కేవలం మతాన్ని అడ్డుపెట్టుకొని దుర్మార్గమైన పాలనసాగిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.నిరుద్యోగులకు ఉద్యోగకల్పన,కార్మికులకు పనులు,గిట్టుబాటుధర కల్పన లేక అన్నివర్గాలవారు అల్లాడుతుంటే అవేవి పట్టకుండ నిర్లక్ష్యపు నీడలో జోగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలోని అదికార,ప్రతిపక్ష పార్టీలుకూడా మోదికి ఊడిగంచేస్తు వంతపాడడం దుర్మార్గమని రాబోయేఎన్నికల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో ఆయా పార్టీకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.అదేవిదంగ వామపక్ష,కాంగ్రేస్ ఆద్వర్యంలోని కూటమికి మద్దతుతెలిపి వారి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు,ఈకార్యక్రమంలో ఆంతోని తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖదేవ్‌లకు ఘనంగా నివాళులర్పించిన ఎస్ఎఫ్ఐ

కావలి రూరల్ మార్చి 23 ప్రభాతవార్త : భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణం క్రిష్టియన్‌పేటలోని నలంద స్కూల్‌నందు శనివారం ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తిరువీధి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టివియస్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మరియు జనవిజ్ఞానవేదిక కావలి పట్టణ అద్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరంలో పాల్గొన స్వాతంత్ర సమరయోధుల గురించి స్మరించుకోవాలని తెలియచేశారు. భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖదేవ్‌లను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా చిన్నవయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో వీరమరణం పొందినటువంటి భగత్‌సింగ్ గురించి తెలుసుకోవాలన్నారు. వారియొక్క జీవిత చరిత్రను తెలుసుకోవడం వల్ల విద్యార్థి మేధస్సు పెరుగుతుందని తెలియచేశారు. ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కార్యదర్శి ఉదయ్‌కుమార్ మాట్లాడారు. పంజాబ్ రాష్ట్రంలో పేద కుటుంబంలో జన్నించిన భగత్ సింగ్ చిన్నవయసులోనే దేశంకోసం పోరాడి ప్రాణాలర్పించిన మహనీయుడు అని తెలియచేశారు. ప్రస్తుతం దేశ భవిష్యత్తు కొరకు విద్యార్థి ఫెడరేషన్ పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నలంద స్కూల్ ప్రిన్సిపల్ షఫి, జ్యోత్స్న మరియు ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటి సభ్యులు లోకేష్, వర్షిత్, భాను, అభి తదితరులు పాల్గొన్నారు.

## చెంచుగానిపాలెం గ్రామంలో రక్తదాన శిబిరం

కావలి రూరల్ మార్చి 23 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం చెంచుగానిపాలెం గ్రామంలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్‌యస్‌యస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకాన్ని పురస్కరించుకుని వారం రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా చెంచుగాని పాలెం గ్రామంలో పలు సేవ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందిన 6వ రోజు గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు, రక్తదానం తదితర కార్యక్రమాలు నిర్వహించగా 23 మంది యువకులు రక్తదానం చేయడం జరిగింది. 150 మంది గ్రామస్తులకు రక్తపోటు, మధుమేహం, రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల యన్‌యస్‌యస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ పేరూరి వెంకట సాయి తేజ, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## సర్వేపల్లిపై పట్టున్న నేత కాకాణి

మనుబోలు, మార్చి 23, ప్రభాతవార్త : సర్వేపల్లి వైకాపా అభ్యర్థి, రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై గెలవడం అంత సులభం కాదని పలువురు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. రాజకీయ ఆరంగేట్రం చేసినప్పటి నుంచి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పట్టిందల్లా బంగారంగా మారింది. సైదాపురంలో జడ్పీటీసీ మీద ఏకగ్రీవంగా ఎన్నికైన కాకాణి రాజకీయ ప్రవేశం నుంచి తిరుగులేని నేతగా ఎదుగుతూ వచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎనిమిది సంవత్సరాలు ఎమ్మెల్యేగా, ఇప్పుడు రెండు సంవత్సరాలు మంత్రిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి భాగా పేరు ప్రఖ్యాతలు గడించి నియోజకవర్గ ప్రజల్లో భాగా చొచ్చుకు పోయారు. ఇప్పుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రతి గ్రామం, గ్రామంలో ప్రతి వీధి అన్ని చోట్ల గోవర్ధన్‌రెడ్డికి భాగా పరిచయాలు ఏర్పడ్డాయి. గ్రామ స్థాయి కార్యకర్త నుండి మండల స్థాయి నాయకుడు వరకు వైకాపా పార్టీలో మంచి టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. ప్రతి పల్లెలో ప్రతి కార్యకర్తను పేరు పెట్టి పిలిచి పలకరించడం, అడిగిన వెంటనే పనిచేయడం కాకాణి నైజం. ఈ నేపథ్యంలో కరోనా టైమ్‌లో కాకాణి మరింత విస్తృతంగా పర్యటించి ప్రజల మన్ననలు పొందారు. ఇక అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ క్లీనిక్‌లు ఎక్కడ చూసినా కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరుతో గ్రామాల్లో శిలాఫలకాలు ఆయన చేసిన అభివృద్ధికి గుర్తులుగా కనిపిస్తున్నాయి. ప్రతి వీధిలో సిమెంటు రోడ్డు, డ్రైనేజీ కాలువలు కాకాణి పేరుతో ఉన్న చిహ్నాలుగా మారాయి. తన ఇంటికి వచ్చిన అనేక మంది వ్యక్తులకు చిన్నచిన్న పనుల నుండి పెద్ద పనుల వరకు నేరుగా ఫోన్‌లో మాట్లాడి చేయించిన కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అనేక మంది నియోజకవర్గంలో అభిమానులు ఏర్పడ్డారు. ఈ తరుణంలో సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంచి నేతగా చకచక ఎదిగిపోయాడు. ఈ పరిస్థితుల్లో 2024 మే నెలలో జరిగే ఎన్నికల్లో కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఓడించాలంటే ధీటైన అభ్యర్థి కోసం చంద్రబాబునాయుడు సోమిరెడ్డి అని నిర్ణయించి మూడో విడతలో ప్రకటించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఓడించాలంటే ఆయనపై గెలవాలంటే శక్తియుక్తులు కూడపెట్టాలని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఇప్పటికే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రచారంలో ముందున్నారు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ఆయన అనుచరులు, పార్టీ నాయకులు గోవర్ధన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు గట్టి పట్టుదలతో ముందుకు పోతున్నారు.

## టిబి వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

సీతారామపురం మార్చి 23 ప్రభాతవార్త : టిబి దినోత్సవం సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.స్వప్న ఆద్వర్యస్థానిక ఆరోగ్యకేంద్రం సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీగా బస్టాండ్ కూడలి వరకు వచ్చి బస్టాండ్ సెంటర్‌లో మనవహారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతు టిబి వ్యాధి గురించి దాని చికిత్స గురించినినాదాలు చేస్తు టిబి రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఒకవేళ వస్తే తీసుకోవల్సిన చికిత్స గురించి తెలుపుతు నినాదాలు చేశారు. రెండు వారాలు మించి దగ్గువున్నా,బరువు తగ్గుతున్న ప్రాదమిక ఆరోగ్యకేంద్రంకి వచ్చి పరీక్ష చేయించుకోవాలని అన్నారు. టిడి వ్యాధి నిర్ధారణ జరిగితే పిహెచ్‌సి నందుమందులు ఉచితంగా పంపీణి చేస్తామని మందులతోపాటు పోషకాహారం 6 నెలలు పాటు నెలకు 5 వందల రూపాయాలు ఇస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ మజీద్, పిహెచ్ఎన్ కృష్ణమ్మ, పిహెచ్ఎన్ రియాజ్, హెల్ట్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

విడవలూరు,మార్చి 23,ప్రభాతవార్త: మండలం అన్నిరెడ్డి పాలెం గ్రామం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడి కార్యక్రమం శనివారం సూపర్వైజర్ రమణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు పౌష్టికి ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని అలా చేస్తే తల్లిపాలు బిడ్డలకు ఆరోగ్యం అని ఆమె తెలిపారు.గర్భవతులు క్రమం తప్పకుండా అంగన్వాడి కార్యకర్తలు కే తిరుపతమ్మ,అరుణ,ప్రశాంతి,వరలక్ష్మి,ఎట్టేరమ్మ,కామాక్షి,విజయమ్మ,ఆయాలు,గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**కలువాయి మార్చి 23 ప్రభాతవార్త** రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరగాలని రాపూరు సి.ఐ సుబ్రమణ్యం తెలిపారు. శనివారం కలువాయిలో అదే విధంగా పలుగ్రామాలలో సిఐ సుబ్రమణ్యం,కలువాయి ఎస్ఐ అయ్యప్ప ఆద్వర్యంలో బిఎ స్ఎప్,సివిల్ పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలలో మే 13న సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపద్యంలో ప్రత్యేకించి సమస్యాత్మకమైన గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందని అన్నారు. అదే విధంగా ఎన్నికలు జరిగే సమయంలో ఓటర్లను ఏ పార్టీ నాయకులైనా కార్యకర్తలైనా భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల సమయంలో ఒక వ్యక్తిపై ఎక్కువ కేసులు నమోదు అయిన ఎడల రౌడీషీటు ఓపన్ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాఎస్పి తిరుమలేశ్వరర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి కోటారెడ్డి ఆద్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఓటర్‌లలో భయం పోగొట్టి స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలనే పోలీస్ కవాత్తు ముఖ్య ఉద్దేశమని సిఐ సుబ్రమణ్యం ,ఎస్ఐ అయ్యప్ప తెలిపారు.

## జొన్నవాడ కామాక్షితాయి సేవలో విజయసాయిరెడ్డి,బీద,నల్లపరెడ్డి

**బుచ్చి మార్చి 23 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షి తాయిని ఎంపి వేణుంబాక విజయసాయిరెడ్డి, రాజ్యసభసభ్యులు బీదా మస్తాన్‌రావు, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దర్శించుకున్నారు.ఆలయ చైర్మన్ మావూలూరు శ్రీనివాసులురెడ్డి నాయకులకు స్వాగతం పలికారు.ఆలయంలో వారి గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎఎంఎల్‌సి బల్లి కల్యాణ చక్రవర్తి, ప్రముఖ వ్యాపారవేత్త సూరా సురేంద్రరెడ్డి, కోవూరు నియోజకవర్గం యువజన విభాగం అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి ,బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్మన్ మోర్ల సుప్రజ, నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ షకిలాబేగం, డాక్టర్ అల్లాబక్స, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ,పిడుగు మధు,తుమ్మల ప్రసాద్‌రెడ్డి,రెడ్డిపాళెం సర్పంచ్ రమణారెడ్డి,రేబాల నాయకులు శ్రీనివాసులురెడ్డి, నాగసుబ్బారెడ్డి, దయాకర్‌రెడ్డి,కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి,జొన్నవాడ నాయకులు సాగర్ మురళీ, పలువురు వైసిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విక్రమ్‌రెడ్డి విజయానికి పూర్తి సహకారం

**ఆత్మకూరు,మార్చి23,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గాన్ని మేకపాటి కుటుంబం ఎంతో అభివృద్ధి చేసిందని దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి , ప్రస్తుత ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఇద్దరు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ కావాల్సిన పనులు చేస్తూ ప్రజలకు చేరువయారని మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయానికి పూర్తి సహకారం అందిస్తామని ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మెన్ షేక్ సర్ధార్ పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్నికల దృష్ట్యా మున్సిపాల్టీలోని ముస్లిం మైనార్టీ వర్గాలను కలుపుకుంటూ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులతో సమావేశాలు నిర్వహించి మేకపాటి విక్రమ్‌రెడ్డివిజయం కోసం పూర్తి సహకారం చేకూరుస్తామన్నారు. పట్టణ ముస్లిం సోదరులకు మేకపాటి కుటుంబం నుండి వచ్చిన సహకారాన్ని వివరించి వచ్చే ఎన్నికల్లో ఆయన మరోసారి ఎమ్మెల్యేగా గెతలుపొందితే జగనన్న ప్రభుత్వంలో తప్పని సరిగా మంత్రి పదవి చేపడతారన్నారు. ఎప్పుడు వెళ్ళినా నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడుతూ తమతో ఎంతో చనువుగా ఉండే విక్రమ్‌రెడ్డి విజయం ఆత్మకూరు ప్రజలకు ఎంతో అవసరమన్నారు. తనకు వైస్‌చైర్మెన్ పదవి ఇచ్చిముస్లిం మైనార్టీలకు ఎంతో ప్రాధాన్యతను కల్పించినమేకపాటి కుటుంబం వెంట ముస్లిం మైనార్టీ సోదరులు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## రేపు వెంకటగిరిలో మెట్టుకూరి ధనుంజయ రెడ్డి ఆత్మీయ సమావేశం

**రాపూరు,మార్చి23ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్ధి టిక్కెట్ ఆశించిన మాజీ సెంట్రల్ బ్యాంకుచైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి సోమవారం వెంకటగిరిలోని మధర్ అకాడమి వద్ద వున్న కళ్యాణ మండపంలలోఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని రాపూరు,కలువాయి,సైదాపురం,బాలయపల్లి,డక్కిలి, వెంకటగిరి రూరల్,వెంకటగిరి మున్సిపాలిటీలోని మెట్టుకూరి అభిమానులతో ఈ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యచరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం రాపూరు మండలంలోనితానంచర్ల గ్రామంలోని చెన్నుగార్డెన్స్‌లో ఆయన మండలంలోని నాయకులతో సమావేశం నిర్వహించారు. వెంకటగిరిలోనిర్వహించనున్న ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. రాపూరు యంపీపీకుమ్మరిగుంట ప్రసన్న, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్న, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,మాజీ సోసైటీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి, నల్లపడ్ల వెంకటరమణా రెడ్డి,చెన్ను అశోక్ రెడ్డి,చెన్ను దశరధరామి రెడ్డి, పెద్ద ఎత్తున పలువురు యంపీటీసిలు, సర్పంచ్‌లు,పలు గ్రామాలకు చెందిన వైసిపి నేతలు పాల్గొన్నారు.

## నారాయణలో అరుదైన శస్త్రచికిత్స

నెల్లూరు మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం తీవ్రమైన తలనొప్పితో అపస్మారక స్థితిలో వెళ్ళిన ఒక రోగికి అత్యంత అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా చేసి ప్రాణాలు కాపాడామని నారాయణ స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం ఆ ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో న్యూరోసర్జన్ డాక్టర్ సాయికిరణ్ వివరించాడు. కడపజిల్లా జమ్మలమడుగుకి చెందిన 57ఏళ్ళ గురుస్వామి భరించలేని తలనొప్పితో అపస్మారక స్థితిలో వైద్యం కోసం ఇక్కడికి వచ్చారని తెలిపాడు. పరీక్షలు నిర్వహించగా మెదడులో రెండువైపులా 5ఎన్యురిజంలున్నాయన్నాడు. దీంతో రెండు సర్జరీలు చేయాల్సి వచ్చిందని ఆయన అన్నాడు. మొదటి రోజు ఎడమవైపున 3 ఎన్యురిజంలని, రెండో రోజు కుడివైపున 2 ఎన్యురిజంలని కలిపి, 24గంటలు నిర్విరామంగా సర్జరీలను విజయవంతంగా పూర్తి చేశామన్నాడు. అలాగే కురుగొండకు చెందిన 49ఏళ్ళ ఉష అనే మహిళకు, తోటపల్లిగూడూరుకి చెందిన 57ఏళ్ళ రమణమ్మకు ఇలాంటి సర్జరీలు చేసి వారి ప్రాణాలు కాపాడమన్నారు. ఇలాంటి సర్జరీలు అత్యంత క్లిష్టమైనవన్నాడు. ఇందోసైనిన్ గ్రీన్ వీడియో యాంజియోగ్రఫీ సదుపాయం ఉన్న హై ఎండ్ ఆపరేటివ్ మైక్రోస్కోప్, న్యూరో వ్యాస్కులర్ డాప్లర్ లాంటి అత్యాధునిక వైద్య పరికరాలు, నిష్ణాతులైన న్యూరో వైద్యులు ఉన్నందువల్ల క్లిష్టతరమైన శస్త్రచికిత్స చేస్తున్నామన్నాడు. డాక్టర్ అనిల్, కృష్ణచైతన్య,పృధ్వి, బృంద అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్‌కాంత్, హాస్పిటల్ ఏజీఎం చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వాణి

**నెల్లూరు టౌన్, మార్చి 23, ప్రభాతవార్త** జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని కొండయ్యపాలెం గేటు వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి శనివారం సందర్శించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల మేరకు వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి వసతి గృహం ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థులు నివాసం ఉండే గదులను, ఆహార పదార్థాలు తయారు చేసే వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు వసతి గృహంలో సౌకర్యాలు ఏ మేరకు ఉన్నాయో జడ్జి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు, భోజనం వసతులు, కాస్మోటిక్ ఛార్జెస్, వైద్య సదుపాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు డ్రంక్ బాక్సులు, దుప్పట్లు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వసతి గృహ సంక్షేమ అధికారి క్రమం తప్పకుండా వసతి గృహానికి హాజరవుతున్నారా, సంక్షేమ శాఖ అధికారులు వసతి గృహాన్ని తరచూ తనిఖీలు చేస్తున్నారా తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయని వాటిని ఎవరైనా కాలరాస్తే న్యాయం కోసం తమ సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. విద్యార్థులకు ఏమైనా అవసరం వస్తే తమ జిల్లా న్యాయ సేవ సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని వాటిని జిల్లా జడ్జి దృష్టికి తీసుకెళ్లి ఉన్నతాధికారులతో సంప్రదించి తగు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ హాజరత్తయ్య, హాస్టల్ వార్డెన్ టి.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారి, జాయింట్ కలెక్టర్ సేధుమాధవన్

**కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సెక్టోరియల్ అధికారులు సమిష్టిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉంటుందని కోవూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధుమాధవన్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని సెక్టోరియల్ అధికారులకు ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలతో పాటు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సెక్టోరియల్ అధికారి వారి వారి పరిధిలో ప్రారంభం నుంచి ఆఖరు వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలను ఒకటికి రెండు సార్లు నిశితంగా పరిశీలించాలన్నారు. అదేవిధంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మౌలిక వసతులు ఉన్నాయా లేదా అనే విషయాలను పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ లేకపోతే వాటిని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా సమిష్టి కృషితో ఈ ఎన్నికలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఎక్కువశాతం పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నందున ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న నాడు-నేడు పనులకు సంబంధించి ఇసుక, కంకర డంపింగ్ చేసి ఉంటే వాటిని పక్కకు తరలించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖతో కూడా సెక్టోరియల్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. అదేవిధంగా సాంకేతిక అంశాలపై కూడా వీరు అవగాహన చేసుకుని శిక్షణలో ఇచ్చే అంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకోవాలన్నారు. అనంతరం పీవోలు, ఏపీవోలకు సంబంధించిన పలు విషయాలను దృశ్య శ్రవన ద్వారా అర్థమయ్యే రీతిలో వారికి వివరించారు. అనంతరం ఈవీఎంలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈఆర్‌వో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, ఏఈఆర్‌వో కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, ఎన్నికల ఖర్చుల నోడల్ ఆఫీసర్, విడవలూరు తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాసరావు, ఈవీఎం నోడల్ ఆఫీసర్ , ఇందుకూరుపేట తహసీల్దార్ జి. రమేష్, బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తదితరులు ఉన్నారు.

## టీడీపీ వర్క్‌షాప్‌లో ఆకర్షణగా నిలిచిన వేమిరెడ్డి దంపతులు

**కోవూరు, మార్చి 23 ప్రభాతవార్త :** విజయవాడలో శనివారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ వర్క్‌షాప్‌లో నెల్లూరు జిల్లా నుంచి అన్ని నియోజకవర్గాల టీడీపీ ఇన్‌చార్జులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు జిల్లాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు వేమిరెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడి కరచాలనం చేసి ఆలింగనం చేసుకోవడం జరిగింది. ఇది ఆ వర్క్‌షాప్‌లో ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకర్షించింది.

## క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ

**నెల్లూరు మార్చి 23, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా, శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య, జిల్లా కుష్ఠువ్యాధి, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ షేక్ ఖాదర్‌వలి ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి సంతపేటలో ఉన్న గుప్తా పార్కు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్షయ రహిత జిల్లాగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహాస్వామికి మాదాసు ప్రత్యేక పూజలు

**కలువాయి మార్చి 23 ప్రభాతవార్త** మండలంలోని రాజుపాళెం పరమానాంద ఆశ్రమంలో ఉండే శ్రీలక్ష్మీనరసింహస్వామి కి శనివారం మాజీ ఎంఎల్‌సి వైసిపి రాష్ట్రనాయకులు మాదాసు గంగాధం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలోని స్వామి అమ్మవార్లకు సాంప్రదాయ బద్ధంగా మాదాసు పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకులు దేవేర్లకు పంచామృతాభిషేకం, అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలతో విశేష పూజలు ఈ సందర్భంగా నిర్వహించారు.అనంతరం అర్చకులు సంపదాచార్యులు వేద ఆశీర్వచనాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆహ్లాదకరమైన వాతావరణంలో పెన్నానది ఒడ్డున పరమానందస్వామి వారు ఈ ఆలయాన్ని ఎంతో ప్రసిద్ధిగా నేర్మించారని పరమానందస్వామి వారు పరమపదించిన తరువాత త్రిదండి చిన్న జీయర్‌స్వామి పర్యవేక్షణలో ఆశ్రమం ఎంతో అభివృద్ధి చెందిందని మాదాసు అన్నారు. ఆయనతోపాటు సాగునీటి సంఘం మాజీ అద్యక్షులు పోతల సుబ్బరాయుడు, గ్రామస్తులున్నారు.

## కలువాయిలో సర్వసభ్య సమావేశం

**కలువాయి మార్చి 23 ప్రభాతవార్త** కలువాయిలోని ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి అద్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయా శాఖల అధికారులు మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సమావేశం దృష్టికి తీసుకొని వచ్చారు. అదే విధంగా రెవిన్యూ శాఖకు సంబందించి మండలంలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తామని తహసిల్దారు సంజీవి కుమారి తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆయా పార్టీలకు సంబందించిన నాయకులు ప్రచారాలకొరకు ముందస్తుగా అనుమతి పొందాలని తహసిల్దారు సూచించారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకర్, జడ్‌పిటిసి బి.అనీల్‌కుమార్‌రెడ్డి,ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచల నరసారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అధికారులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.6.8లక్షలు

**వలేటివారిపాలెం మార్చి 23, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు.తద్వారా సా స్వమివారికి రూ.6,83,444లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు మాగంటి గౌరీ,నరసింహాచారులు, అమ్మవా రిఆ లయ పూజారి పి.రఘురామారావులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు.భక్తుల సందర్శనతో అష్టోత్తర పూజల వలన రూ.6,200లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.20,920లు,వివాహాల నిర్వహణ వలన రూ.1,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.28,925లు,వాహనపూజల వలన రూ.2,680 లు,ప్రత్యే కదర్శనం రూ.1,67,800లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.840లు,రూముల అద్దెలు రూ.30,960లు,కవర్లు అమ్మకం వలన రూ.5,100లు,అన్నదానం నిమిత్తం రూ.2,02, 914లు ,లడు ప్రసాదం అమ్మకాల వలన రూ.1,97,705లు,విరాళాలు ద్వారా రూ.18,400లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ డీసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవే క్షించారు.

## ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలి

**ఉదయగిరి,మార్చి23,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి ఆర్వో రాజారమేష్ ప్రేమ్‌కు మా ర్,ఉదయగిరి తహశీల్దార్ నెహ్రూబాబు పట్టణంలోని పలుచోట్ల విస్తృతంగా పరిశీలన కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మద్యం షాపులను పరిశీలించి అక్కడ రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం పట్టణంలోని పలు ఫంక్షన్ హాల్స్ తనిఖీ చేసి వారికి కొన్ని సూచనలు చేశామని తెలిపారు.ఎన్నికల నేపధ్యంలో రాజకీయపార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు కేటాయిస్తున్న విధివిధానాలను,నగదు లెక్కలను ఖచ్చితంగా రికార్డుచేయాలని తెలిపారు.అలాగే పలు పాన్ బ్రోకర్ షాపులను తనిఖీ చేసి వారి ఖాతా బుక్‌లను పరిశీలించి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ నాయకులకుఅనుకూలంగా బంగారం,వెండి వస్తువులు కానీ,నగదు కానీ చట్ట వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాలు చేయకూడదని హెచ్చరించినట్లు తెలిపారు.ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాలను లోబడకుండా ప్రవర్తించినట్లయితే కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్వో వెంకటరమణ,బిల్లుపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన రామారావు

**ఉదయగిరి,మార్చి23,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సందిరెడ్డి రామారావు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ అధ్యక్షులుగా తనను నియమించినందుకు ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీకి చెందిన నాయకులు, అభిమా నులు,కార్యకర్తలకు ఏ విధమైన న్యాయ సహాయం కావాలన్నా తాము అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.నియోజకవర్గంలోని 8మండలాలకు సంబంధించి టీమ్‌లను ఏర్పాటు చేసి న్యాయపరమైన సహాయం వెనువెంటనే అందే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.ఈ సమావేశంలో కల్లూరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన వైద్యాధికారులు

ఉదయగిరి,మార్చి23,ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలోని పలు స్కానింగ్ సెంటర్లమీద చాకలికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.మురళీధర్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయ గిరి,వింజమూరు,మండలాల్లో ఉన్న ప్రభుత్వ,ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఉదయగిరిలోని అనురాధ స్కానింగ్ సెంటర్,వేణు స్కానింగ్ సెంటర్,శ్రీ విద్య స్కానింగ్ సెంటర్లను,ప్రభుత్వ ఆసుపత్రిలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీచేయడం జరిగిందన్నారు.స్కానింగ్ కేంద్రాల్లో గర్భవతులను స్కానింగ్ చేసిన పిదప లింగనిర్ధారణ చేయడం నేరమని,అటువంటి సెంటర్లపై చట్టపరమైన చర్యలు చేపడతామని ఆయన అన్నారు.స్కానింగ్ సెంటర్లు ఉన్నటువంటివారు చట్టపరమైన చర్యలు తెలిపే బోర్డును తెలుగులో ప్రదర్శించాలని,అందులో డాక్టర్ వివరాలు, స్కానింగ్ మిషన్ వివరాలు,రిజిస్ట్రర్,రెన్యూవల్ వివరాలు,స్కానింగ్ తీసే వైద్యాధికారుల సరిఫికెట్లు అందులో పొందుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య విద్యాధికారి కలశపాటి వెంకటసుబ్బయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.